# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 149 గుంటూరు, ఆదివారం 08- 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## క్రైమ్ కౌంటర్ ఎడిటర్ వరప్రసాద్ కు అభినందనలు తెలిపిన ఎస్సై




**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** కొరిశపాడు ఎస్సై సురేష్ బాబు శనివారం క్రైమ్ కౌంటర్ క్యాలెండర్ ను జిల్లా ప్రతినిధి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రైమ్ కౌంటర్ పత్రిక నిజాలను నిర్భయంగా రాస్తూ, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తుందని అన్నారు. పత్రిక ఇలానే అభివృద్ధి పథంలో నడిచి ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నట్లు ఎస్సై సురేష్ బాబు తెలియ చేశారు. పత్రిక ఎడిటర్ వరప్రసాద్ కు అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన చెప్పారు.

## క్రైమ్ కౌంటర్ కు అభినందనలు వెల్లువ



**అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి** సతీష్ ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ శనివారం తన కార్యాలయంలో జిల్లా ప్రతినిధితో కలిసి క్రైమ్ కౌంటర్ పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్దార్ ఖాన్ మాట్లాడుతూ, క్రైమ్ కౌంటర్ పత్రిక నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు.సామాజిక సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, ప్రజాహితాన్ని కాపాడే దిశగా పత్రిక చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలానే బాధ్యతాయుత పాత్రను నిర్వహిస్తూ అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రైమ్ కౌంటర్ పత్రిక ఎడిటర్ వరప్రసాద్‌కు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## క్రైమ్ కౌంటర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపీడీవో



**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** కొరిశపాడు మండల పరిషత్ ఎంపీడీవో రాజ్యలక్ష్మి శనివారం క్రైమ్ కౌంటర్ క్యాలెండర్‌ను జిల్లా ప్రతినిధితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్రైమ్ కౌంటర్ పత్రిక నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొస్తూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తోడ్పడుతోందని ప్రశంసించారు. పత్రిక ఇలానే అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, ఎడిటర్ వరప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.

## పోలీస్ స్టేషన్లో మొక్కలు నాటిన ఎస్సై గిరిబాబు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండల ఎస్సై గిరిబాబు శుక్రవారం పెదకూరపాడు గ్రామంలోని పోలీస్ స్టేషన్లో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కల పెంచే కార్యక్రమాన్ని చేపట్టాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు . మొక్కల వలన మనకు ఆక్సిజన్ అందుతుందని మొక్కలు చల్లని నీడనిస్తాయని అన్నారు . ఈ కార్యక్రమంలో సిబ్బంది మురళి, రాజేష్ నాయక్, తదితరులు ఉన్నారు

# స్వస్థ హాస్పటల్ తో ప్రజల ఆరోగ్యానికి మేలు: డాక్టర్ సాయి తేజ



**ఉమ్మడి ప్రకాశం జిల్లా: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** గుంటూరు పరిసర ప్రాంతాలలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో స్వస్థ హాస్పటల్‌ను ప్రారంభించినట్లు ప్రకాశం జిల్లా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సాయి తేజ తెలిపారు. తన మిత్రుడు డాక్టర్ ప్రదీప్‌తో కలిసి స్వస్థ హాస్పటల్ ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేలు, అధికారులు హాజరై తమను ఆశీర్వదించడం ఆనందంగా ఉందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు స్వస్థ హాస్పటల్ బాసటగా నిలవాలన్నదే తమ ఆశయమని డాక్టర్ సాయి తేజ అన్నారు.హాస్పటల్‌లో కన్సల్టెన్సీ ప్రత్యేకంగా అందుబాటులో ఉంటుందని, కన్సల్టెన్సీ నెంబర్‌కు సంప్రదిస్తే పూర్తి వివరాలను సిబ్బంది అందిస్తారని తెలిపారు. అవసరమైతే రోగుల ఇంటికి వాహనం ఏర్పాటు చేసి, చికిత్స అనంతరం సురక్షితంగా తిరిగి ఇంటికి చేర్చే సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు స్పష్టం చేశారు.స్వస్థ హాస్పటల్‌లో జుంబా, యోగా, ఫిజియోథెరపీ, డెంటల్ విభాగాలతో పాటు అన్ని విభాగాల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.గుంటూరులో తొలిసారిగా జుంబాను ప్రవేశపెట్టినట్లు చెబుతూ, జుంబా ద్వారా శారీరక ఫిట్నెస్‌తో పాటు మంచి ఆరోగ్యం లభిస్తుందని, బీపీ, షుగర్ వంటి సమస్యలు దూరంగా ఉంటాయని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పోలీసులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న డి.ఎస్.పి



**కనిగిరి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి** కనిగిరి సబ్ డివిజన్‌లో నేరాల సమీక్ష సమావేశాన్ని డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ నిర్వహించారు. సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో కనిగిరి, పామూరు సర్కిళ్లకు చెందిన సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ యూఐ కేసులు తగ్గించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతి కేసును సమగ్రంగా విచారించి వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.ట్రాఫిక్ నియమాల అమలులో కఠినంగా వ్యవహరించాలని, రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.మహిళల భద్రత కోసం శక్తి యాప్పై విస్తృత ప్రచారం చేపట్టి ఎక్కువ సంఖ్యలో రిజిస్ట్రేషన్లు చేయించాలని సూచించారు. ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ ప్రజా అనుకూల పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని డీఎస్పీ పేర్కొన్నారు

# పాటిబండ్ల గ్రామంలో ప్రజల వద్దకు ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పర్యటన కార్యక్రమాన్ని పెదకూరపాడు మండలం పాటిబండ్లలో నిర్వహించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .ప్రజల సమస్యల పై అర్జీలను స్వీకరించి సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే.రెవెన్యూ సమస్యలను నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలన్న ఎమ్మెల్యే గ్రామ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు పని చేయాలన్న ఎమ్మెల్యే.ప్రజలు కూటమి ప్రభుత్వ పాలన పై సంతృప్తితో ఉన్నారన్న ఎమ్మెల్యే.రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అమలు చేయనున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించిన ఎమ్మెల్యే.కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర సీనియర్ నాయకులు వెన్న సాంబశివరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, 75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, మాజీ ఎంపీపీ శివమ్మ, నాయకులు పాటిబండ్ల యోహాను, రత్తయ్య, ఎమ్మార్వో ఎన్ . ధనలక్ష్మి, ఎండీఓ సాయి లీల, మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నున్న శివప్రసాదరావు సేవలు అభినందనీయం



**వేటపాలెం: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** పట్టభద్రుల సంఘం సీనియర్ సభ్యులు, సలహాదారులు, విశ్రాంత హెల్త్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, దత్తక్షేత్రం ప్రధాన కార్యదర్శి శ్రీ నున్నా శివప్రసాద రావు 80వ జన్మదిన వేడుకలను పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాలువా కప్పి సన్మానించారు.సమాజ సేవ, ఉద్యోగ సంఘాల బలోపేతం, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో నున్నా శివప్రసాద రావు సేవలు అనన్యసాధారణమని వక్తలు కొనియాడారు. విశ్రాంతి అనంతరం కూడా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, యువతకు మార్గదర్శిగా నిలుస్తున్నారని ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, సంఘ నాయకులు, సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నున్నా శివప్రసాద రావు గారికి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.

# పెదకూరపాడు మండలం పాటిబండ్లలో రైతులకు కొత్తగా మంజూరైన పాస్ బుక్ లను పంపిణీ చేసిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారు.





రాజముద్రతో ముద్రించిన పుస్తకాలను 50 మంది రైతులకు అందించిన ఎమ్మెల్యే. అధికార ముద్రతో ఉన్న పుస్తకాలను ఇచ్చి కూటమి ప్రభుత్వం రైతుల హక్కును మరింతగా బలపరిచిందన్న ఎమ్మెల్యే.గత ప్రభుత్వం చేసిన కుట్రలను తారమారు చేస్తూ పాస్ పుస్తకాలను ఇవ్వడం పై ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర సీనియర్ నాయకులు వెన్న సాంబశివరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, 75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షురాలు ముంతాజ్, బాలిరెడ్డి మాస్టారు, అమరావతి మాజీ ఎంపీపీ పెనుముచ్చు రామకృష్ణ, పాటిబండ్ల బాలయ్య, పెదకూరపాడు మండల తాసిల్దార్ ఎన్ .ధనలక్ష్మి, మండల పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనం అదుపుతప్పి వ్యక్తికి గాయాలు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం పాటిబండ్ల గ్రామానికి చెందిన జమ్ముల గోపి గుంటూరులో ఒక బ్యాంకులో పనిచేస్తూ ఉంటాడు శనివారం సాయంత్రం పని ముగించుకొని ఇంటికి వస్తుంటే పొడపాడు పాటిబండ్ల మధ్యలో వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యాడు బాధితుడు మాట్లాడుతూ బ్యాంకులో పని చేసే తాళం చెయ్యి తన వద్ద ఉందని అదుపుతప్పి పడిపోవటంతో ఎక్కడో పడిపోయిందని బోరుమన్నాడు మిగతా వివరాలు తెలియాల్సి ఉంది

# నవ్యాంధ్రలో టెక్ విప్లవం.. అమరావతికి బిల్ గేట్స్.. స్పేస్ సిటీగా తిరుపతి!



**ఫిబ్రవరి 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్ర భవిష్యత్తును సరికొత్త శిఖరాలకు తీసుకెళ్లే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ ప్రణాళికలను సిద్ధం చేసింది. ఇందులో భాగంగా ఈ నెల 16వ తేదీన మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకులు బిల్ గేట్స్ అమరావతికి రానుండటం విశేషం. ప్రపంచ స్థాయి దిగ్గజాల రాకతో ఏపీని గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారు. వచ్చే 40 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ భారీ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టినట్లు ఆయన స్పష్టం చేశారు.

అమరావతి వేదికగా అత్యాధునిక సాంకేతికత అందుబాటులోకి రానుంది. ఏప్రిల్ 14వ తేదీ నుంచి రాజధాని ప్రాంతంలో రెండు క్వాంటం కంప్యూటర్లు తమ సేవలను ప్రారంభించనున్నాయి. ఇందుకోసం ప్రత్యేకంగా 'క్వాంటం టాలెంట్ హబ్'ను కూడా సిద్ధం చేస్తున్నారు. ఈ కేంద్రం ద్వారా రాబోయే ఐదేళ్ల కాలంలో సుమారు 35 లక్షల మంది విద్యార్థులకు హైటెక్ నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వనున్నారు, ఇది యువతకు ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషించనుంది. రాష్ట్రంలోని ఇతర నగరాలను కూడా ప్రత్యేక హబ్‌లుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిని ఇకపై 'స్పేస్ సిటీ'గా మార్చేందుకు కసరత్తులు మొదలయ్యాయి. ఈ మేరకు అంతరిక్ష పరిశోధనలు, టెక్నాలజీ రంగంలో తిరుపతిని అభివృద్ధి చేసేందుకు సహకరించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇస్రో వంటి సంస్థల ఉనికిని వాడుకుంటూ తిరుపతిని ప్రపంచ స్థాయి గుర్తింపు ఉన్న 3లో

## కోసూరు మార్కెట్ యార్డ్ సెక్రటరీగా శివ పార్వతి





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ : క్రోసూర్ మార్కెట్ యార్డ్ ఇంచార్జ్ సెక్రటరీగా శివ పార్వతి నియమితులయ్యారు . ఈ సందర్భంగా ఆమెను కోసూరు తెదేపా సీనియర్ నాయకులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మన్నెం శ్రీను, వెంకట్రావు రెడ్డి, డాక్టర్ షరీఫ్, సతీష్ , దాడి పూర్ణయ్య ,గ్రామ పార్టీ చిలకా రవికుమార్ , మన్నెం చంటి, చిలకా మరియదాసు తదితరులు ఉన్నారు





సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలం మెయిన్ రోడ్ నందు గల శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానం నందు స్వామి వారిని దర్శించి అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన.మాజీ మంత్రి వర్యులు శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గం మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



చిలకలూరిపేట నియోజకవర్గం చిలకలూరిపేట నియోజకవర్గం కొండవీడు నందు నిర్వహించిన కొండవీడు ఫెస్ట్ 2026కు సహచర శాసన సభ్యులతో పాటు హాజరైన .మాజీ మంత్రి వర్యులు శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు

స్పేస్ హబ్‌గా మార్చడమే దీని ప్రధాన ఉద్దేశం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించేందుకు కేవలం సంప్రదాయ పద్ధతులే కాకుండా, ఇలాంటి విప్లవాత్మక మార్పులు అవసరమని ప్రభుత్వం నమ్ముతోంది. భవిష్యత్తు తరాలకు బంగారు బాట వేసేలా విద్య, ఐటీ, అంతరిక్ష రంగాలను అనుసంధానం చేస్తూ చంద్రబాబు తన విజన్‌ను ఆవిష్కరించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు సక్సెస్ అయితే, దేశంలోనే నాలెడ్జ్ ఎకానమీకి ఆంధ్రప్రదేశ్ కేరాఫ్ అడ్రస్‌గా మారే అవకాశం ఉంది.

# మారుమూల ప్రాంతాల్లో కూడా రోడ్లు వేసిన మొనగాడిగా పేరు సంపాదించిన ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం : పెదకూరపాడు మండలంలోని పాటిబండ్ల పాములపాడు బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే ప్రవీణ్ శనివారం శంకుస్థాపన . ప్రజా నాడిని తెలుసుకొని ప్రజల సౌకర్యార్థం నియోజకవర్గంలో వెళ్లలేని తండాలకు, ప్రాంతాలకు గ్రామాలకు రోడ్లు వేసే మొనగాడిగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పేరు సంపాదించారు . అనతి కాలంలోనే పెదకూరపాడు నియోజకవర్గంలో మారుమూల ప్రాంతాలలో తనదైన శైలిలో రోడ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని నిరూపించారు . ఆయన ఎమ్మెల్యే కాకముందే ఎన్నికల ప్రచారంలో రోడ్లను నియోజకవర్గంలో బాగు చేస్తానని మాట ఇచ్చాడు ఇచ్చిన మాట ప్రకారంమే నియోజకవర్గ ప్రజల చేత మాట నిలబెట్టుకున్న మొనగాడు అనిపించుకుంటున్నారు . పెదకూరపాడు మండలం పాటిబండ్ల నుండి పాములపాడు వరకు నూతనంగా నిర్మించనున్న బిటి రోడ్డుకు శంకుస్థాపన చేసిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ . మూడు కిలోమీటర్ల మేర 2.10 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బిటి రోడ్డు.స్థానిక నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే.నియోజకవర్గంలో అన్నీ గ్రామాలను కలిపే బిటి రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామన్న ఎమ్మెల్యే.నియోజకవర్గంలో ఎక్కడా కూడా గుంతలు లేని రహదారులను నిర్మించడమే లక్ష్యంగా పని చేస్తామన్న ఎమ్మెల్యే. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర సీనియర్ నాయకులు వెన్న సాంబశివరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, 75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, ఎంపీపీ శివమ్మ, నాయకులు పాటిబండ్ల యహోను, రత్తయ్య ,మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# యార్డ్ చైర్మన్ కుర్రా అప్పారావు ని కలిసిన డైరెక్టర్లు





క్రైంకౌంటర్ కోటేశ్వరరావు గుంటూరు జిల్లా : గుంటూరు జిల్లా మార్కెట్ యార్డ్ చైర్మన్ కుర్ర అప్పారావు కార్యాలయంలో నూతనం గా ఎన్నికైన డైరెక్టర్ల బృందం చైర్మన్ అప్పారావు ని శనివారం కలసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవ ఏర్పాట్ల గురించి చర్చించటం జరిగింది,జనసేన నాయకులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పాటిబండ్లలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : ప్రజల వద్దకు ప్రవీణ్ : 100 రోజులు – 100 గ్రామాల పర్యటన కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు మండలం పాటిబండ్ల గ్రామంలో పర్యటించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ .పలు కాలనీల్లో తిరిగి ప్రజా సమస్యలు స్వయంగా తెలుసుకున్న ఎమ్మెల్యే.నాయకులు, కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబాలతో ఆప్యాయంగా మాట్లాడిన ఎమ్మెల్యే.కార్యకర్తలకు ఉన్న సమస్యలను విని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే.నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా నిలుస్తామని భరోసాగా నిలిచిన ఎమ్మెల్యే.కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర సీనియర్ నాయకులు వెన్న సాంబశివరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, 75 తాళ్లూరు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షురాలు ముంతాజ్, అమరావతి మాజీ ఎంపీపీ పెను ముచ్చు రామకృష్ణ, మాజీ ఎంపీపీ శివమ్మ, రాష్ట్ర సీనియర్ నాయకురాలు గంగినేని లీలావతి, రత్తయ్య, యోహాను, శివయ్య ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఐదేళ్లు నిద్రపోయి ఇప్పుడు వైసీపీ ఉద్యమాలు చేయడమేంటని షర్మిల ప్రశ్న

ఫిబ్రవరి 07 (క్రైమ్ కౌంటర్ న్యూస్): చంద్రబాబు జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులేనని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. స్వప్రయోజనాల కోసం సీమ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టి ఇద్దరూ నాటకాలు ఆడారని ఆమె ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో ఇరువురు నేతల వైఖరిని ఆమె తప్పుబట్టారు.వైసీపీ ప్రభుత్వంపై షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.గత ఐదేళ్ల పాలనలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అంశంలో నిద్రపోయిన వైసీపీ, ఇప్పుడు ఓటమి తర్వాత ఉద్యమాలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎన్జీటీ వద్ద బలమైన వాదనలు వినిపించకుండా, కేంద్రం నుంచి అనుమతులు తీసుకురాకుండా ఇప్పుడు ఆందోళనలు ఎందుకని ప్రశ్నించారు.ఐదేళ్లు ప్రధాని మోదీకి దత్తపుత్రుడిగా ఉన్న జగన్‌కు అప్పుడు సీమకు నీళ్లివ్వాలని గుర్తుకురాలేదా అని నిలదీశారు. జలయజ్ఞం ప్రాజెక్టులను 6 నెలల్లో పూర్తి చేస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి, సీమ ప్రాజెక్టుల వైపు కన్నెత్తి కూడా చూడలేదని ఆమె విమర్శించారు.మరోవైపు, ముఖ్యమంత్రి చంద్రబాబు సంగమేశ్వరం వద్ద కాకుండా ముచ్చుమర్రి వద్ద ప్రాజెక్టు కడతామని చెప్పడాన్ని కూడా షర్మిల తప్పుబట్టారు.ఎవరిని మోసం చేయడానికి ఇద్దరూ కలిసి ఈ నాటకాలు ఆడుతున్నారు మోదీ దగ్గర సాగిలపడి సీమకు అన్యాయం చేస్తారా అని ఆమె తీవ్రంగా ప్రశ్నించారు. ఇద్దరు నేతలు తమ వైఖరిని మార్చుకోవాలని, సీమ ప్రయోజనాలను కాపాడాలని ఆమె డిమాండ్ చేశారు.






## ఈ అందాల నటి జీవితం కన్నీటి వ్యథ..


అభినయం, ఆకట్టుకునే అందంతో ప్రేక్షకులను అలరించిన నటి శ్రీ విద్య జీవితం తెరపై కనిపించినంత మురిపించేది కాదు. ఎన్నో కలలతో సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆమె వ్యక్తిగత జీవితంలో అడుగడుగునా కష్టాలను ఎదుర్కొన్నారు. ప్రేమించినవాడు దక్కలేదు, పెళ్లి చేసుకున్నవాడు మోసం చేశాడు. 1953 జులై 24న చెన్నైలో జన్మించిన శ్రీ విద్య తల్లి ఎం.ఎల్. వసంతకుమారి ప్రఖ్యాత కర్ణాటక విద్వాంసురాలు. తండ్రి వికటన్ ఆర్. కృష్ణమూర్తి తమిళ చిత్రాల్లో హాస్యనటుడు. శ్రీ విద్య పుట్టిన కొంతకాలానికి తండ్రికి పక్షవాతం రావడంతో కుటుంబం ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయింది. దీంతో 14 ఏళ్ల వయసులోనే, 1967లో శివాజీ గణేశన్ నటించిన పౌరాణిక చిత్రం "తిరువరుట్చెల్వర్"తో బాలనటిగా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టాల్సి వచ్చింది. ఈ చిత్రంలో మహానటి సావిత్రి, జెమిని గణేశన్, కేఆర్ విజయ లాంటి నటులతో కలిసి శివశక్తి నందనం పాత్ర పోషించారు. ఆ తర్వాత 1969లో "కుమార సంభవం" చిత్రంతో మలయాళ ఇండస్ట్రీలోకి అరంగేట్రం చేశారు.

తెలుగులో శ్రీ విద్య తొలి చిత్రం 1969లో వచ్చిన "పేదరాశి పెద్దమ్మ కథ". ఇందులో కాంతారావు సరసన రాజకుమారి పాత్రను పోషించారు. ఆ తర్వాత "తాత మనవడు" చిత్రంలో "రాయంటి నా మొగుడు రంగా మెళ్ళి తిరిగి రాలేదు" అనే ఐటెం సాంగ్‌లో కనిపించారు. హీరో కృష్ణ నటించిన "గాలిపటాలు" చిత్రంలో, అలాగే ఎన్టీఆర్ నటించిన "కథానాయకుని కథ"లో ఆయనకు చెల్లెలిగా, "రాముని మించిన రాముడు"లో ఆయన సరసన ఓ హీరోయిన్‌గా నటించారు. అయితే, 1975లో రజనీకాంత్, కమల్ హాసన్‌లతో కలిసి నటించిన తమిళ చిత్రం "అపూర్వ రాగంగళ్" తెలుగు రీమేక్ అయిన "తూర్పు పడమర"తోనే శ్రీ విద్యకు మంచి గుర్తింపు లభించింది. ఈ చిత్రంలోని "శివరంజని, నవరాగిణి" పాట ఎప్పటికీ ప్రేక్షకుల మదిలో నిలిచిపోయింది. ఈ చిత్రం తర్వాత ఆమె తెలుగు, తమిళ భాషల్లో బిజీ అయ్యారు.

తెలుగులో దర్శకరత్న దాసరి నారాయణరావు, తమిళంలో దర్శకుడు కే. బాలచందర్ శ్రీ విద్యకు మంచి పాత్రలు ఇచ్చి ప్రోత్సహించారు. "నూట్రిక్కు నూరు", "ఢిల్లీ టు మద్రాస్" చిత్రాలతో బాలచందర్ ఆమెను హీరోయిన్‌గా పరిచయం చేశారు. దాసరి తన తొలి చిత్రం "తాత మనవడు"లో సాంగ్ చేసే అవకాశం ఇచ్చి, ఆ తర్వాత "బంట్రోతు భార్య", "కన్యా-కుమారి" చిత్రాల్లో ముఖ్య పాత్రలు ఇచ్చారు. శ్రీ విద్య తర్వాత కాలంలో బాలకృష్ణ "ఇన్‌స్పెక్టర్ ప్రతాప్", "రాముడు భీముడు", "బంగారు బుల్లోడు", "గాండీవం" వంటి చిత్రాల్లో, చిరంజీవి "కొండవీటి దొంగ", "ముగ్గురు మొనగాళ్లు" చిత్రాల్లో, వెంకటేష్ "బ్రహ్మపుత్రుడు"(తల్లి పాత్ర), "చిన్నబ్బాయి", "ధర్మచక్రం" చిత్రాల్లో, నాగార్జున "విక్కీ దాదా" చిత్రాల్లో కీలక పాత్రలు పోషించారు. ఆమె గాయనిగా కూడా తన ప్రతిభను చాటుకున్నారు.

వ్యక్తిగత జీవితంలో శ్రీ విద్య ఎన్నో కష్టాలను అనుభవించారు. తమిళ చిత్రాల్లో నటిస్తున్నప్పుడే ఆమె కమల్ హాసన్‌ను గాఢంగా ప్రేమించారు. కమల్ కూడా ఆమెను ప్రేమించారు. వారి వివాహం గురించి కమల్, శ్రీ విద్య అన్నయ్య శంకర్‌కు చెప్పారు. అయితే, శ్రీ విద్య తల్లి వసంతకుమారి వారి వివాహానికి అంగీకరించలేదు. ఇద్దరూ ఒకే ఇండస్ట్రీలో ఉండటం, శ్రీ విద్య కెరీర్ ఇప్పుడిప్పుడే ఊపందుకోవడం, కమల్ ఆమె కంటే ఏడాది చిన్నవాడు కావడం వంటి కారణాలతో ఆమె పెళ్లిని నిరాకరించారు. తల్లి మాటకు ఎదురు చెప్పలేక, ప్రేమించిన కమల్‌కు దూరమయ్యారు శ్రీ విద్య. కొంతకాలానికి కమల్ వాణీ గణపతిని వివాహం చేసుకున్నారు. కమల్‌కు దూరమైన తర్వాత, 1976లో మలయాళ చిత్రం "శ్రీ కన్నల్" నిర్మాత జార్జ్ థామస్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. మానసికంగా దగ్గరైన శ్రీ విద్య, జార్జ్ మాటలు విని ఆయన వలలో పడిపోయారు. బ్రాహ్మణ యువతి అయిన శ్రీ విద్య, క్రైస్తవుడైన జార్జ్ వివాహానికి ఆమె తల్లి మళ్ళీ అంగీకరించలేదు. అయితే, ఈసారి తల్లి మాట వినకుండా, జార్జ్‌తో కలిసి ముంబై వెళ్లి క్రైస్తవ మతం స్వీకరించి 1978 జనవరి 8న వివాహం చేసుకున్నారు. దాదాపు మూడేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉండి దాంపత్య జీవితం గడిపారు.





## చింతపండు తింటున్నారా..?

చింతపండు అనేది అందరికి తెలిసిన పుల్లని, ఆమ్లరుచి గల పండు. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు అందించే దీనిని మన పూర్వకాలం నుంచి దాదాపు అన్ని వంటకాల్లో ఉపయోగిస్తున్నారు. వంటకాలకు రుచి అందించడంతోపాటు ఆరోగ్యానికి మంచిది. ఎన్నో అనారోగ్య సమస్యలకు కూడా చెక్ పెడుతుందీ పండు. ఆయుర్వేదంలో చింతపండును శక్తివంతమైన జీర్ణ సుముఖ పండు అని పరిగణిస్తారు. ఎందుకంటే.. చింతపండు ప్రధానంగా జీర్ణక్రియను ప్రోత్సహిస్తుంది. దీనిలోని పుల్లని రుచి, టార్టారిక్, ఇతర సేంద్రీయ ఆమ్లాలు జీర్ణ రసాలను సక్రియం చేస్తాయి, ఫైబర్, పాలీశాకరైడ్లు (పెక్టిన్, మ్యూసిలేజ్) పేగు కదలికలను సులభతరం చేస్తాయి.

చింతపండు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం తగ్గుతాయి. మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది. భారీ, కారమైన ఆహారం కూడా సులభంగా జీర్ణమవుతుంది. చింతపండు తినడం వల్ల లాలాజలం స్రవిస్తుంది. ఇది కాలేయం నుంచి పిత్తాన్ని విడుదల చేస్తుంది. దీంతో కొవ్వుల జీర్ణక్రియ సులభం అవుతుంది.

శరీరంలోని విషాలను తొలగిస్తుంది

చింతపండు విటమిన్ జ, యాంటీఆక్సిడెంట్లు, మెగ్నీషియం, పొటాషియం, ఫైబర్ లతో సమృద్ధి చెందింది. ఇవి.. రక్తాన్ని శుద్ధి చేస్తాయి. శరీరంలో వాపును తగ్గిస్తాయి. శరీర వేడిని సమతుల్యంగా ఉంచుతాయి. అత్యధిక వేడిలో జ్వరం, వాంతులు, విరేచనాల సమయంలో చింతపండు నీరు సహజ నివారణిగా ఉపయోగపడుతుంది.

గుండె. రక్తపోటు కోసం

చింతపండులోని ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు.. కొలెస్ట్రాల్ తగ్గించడంలో సహాయపడతాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. రక్తపోటును నియంత్రించడంలో ఉపయోగపడతాయి.

కీళ్ల నొప్పులు, మలబద్ధకం నివారణ

చింతపండును ఆయుర్వేదంలో బాహ్య, అంతర్గత ఔషధంగా ఉపయోగిస్తారు. కీళ్ల నొప్పులు, రుమాటిజం, వాపులను తగ్గించడంలో చింతపండు పేస్ట్ ఉపయోగపడుతుంది. మహిళలలో మెన్స్ట్రువల్ సమస్యలు, అలసట, బలహీనతలను తగ్గిస్తుంది.

మితమైన వాడకం ముఖ్యం

చింతపండు అధికంగా తినడం వల్ల.. అసిడిటీ, గ్యాస్, గుండెలో మంట, దంతసమస్యలు, గొంతు నొప్పి వంటి సమస్యలు రావచ్చు. అందువల్ల, ఆయుర్వేద ప్రకారం చింతపండును సరైన పరిమాణంలో మాత్రమే తీసుకోవడం ఉత్తమం. చిన్న మోతాదులో చింతపండు చట్నీ లేదా చింతపండు చారు/సాంబార్ తీసుకోవడం జీర్ణక్రియను సులభతరం చేస్తుంది.

పేగులో వాయువును తగ్గించి, కడుపును శుభ్రంగా ఉంచుతుంది. చింతపండు కేవలం రుచికరమైన పండు మాత్రమే కాదు; ఇది జీర్ణక్రియ, హృద్రోగ, ఇమ్యూనిటీ, శరీర ఆరోగ్యంలో సహాయకంగా ఉంటుంది. సరైన పరిమాణంలో దీన్ని తీసుకోవడం వల్ల, శరీరం ఉల్లాసంగా, ఆరోగ్యంగా ఉంటుంది.

ఈ వార్తలోని సమాచారం అందుబాటులో ఉన్న వనరుల నుంచి సేకరించి పాఠకుల ఆసక్తి మేరకు అందించడం జరిగింది. దీనిని టీవీ9 తెలుగు ధృవీకరించదు.)



## పచ్చి గుడ్లు తాగితే ఎక్కువ బలం వస్తుందా..?

ప్రోటీన్ లెక్క ఇది : నోయిడాలోని నిదాన్ మదర్ అండ్ చైల్డ్ కేర్ శిశువైద్యుడు డాక్టర్ రాజీవ్ రంజన్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రోటీన్ శోషణ విషయంలో ఉడికించిన గుడ్లదే పైచేయి. వీటిని తిన్నప్పుడు మన శరీరం అందులోని ప్రోటీన్‌ను 90 శాతం వరకు గ్రహించగలదు. పచ్చిగా తీసుకున్నప్పుడు శరీరం కేవలం 50 శాతం ప్రోటీన్‌ను మాత్రమే గ్రహిస్తుంది. అంటే మీరు పచ్చి గుడ్లు తింటే సగం ప్రోటీన్ వృధా అవుతుందన్నమాట.సాల్మోనెల్లా బ్యాక్టీరియా: పచ్చి గుడ్లలో సాల్మోనెల్లా అనే ప్రమాదకర బ్యాక్టీరియా ఉంటుంది. ఇది తీవ్రమైన ఫుడ్ పాయిజనింగ్, విరేచనాలు, వాంతులు, కడుపు నొప్పికి దారితీస్తుంది.బయోటిన్ లోపం: పచ్చి గుడ్లలో అవిడిన్ అనే ప్రోటీన్ ఉంటుంది. ఇది మన శరీరం విటమిన్ బి7ను గ్రహించకుండా అడ్డుకుంటుంది. దీనివల్ల జుట్టు రాలడం, గోర్లు పెళుసుగా మారడం వంటి సమస్యలు వస్తాయి. గుడ్డును ఉడికించడం వల్ల ఈ అవిడిన్ నాశనం అవుతుంది.జీర్ణ సమస్యలు: పచ్చి గుడ్లు తింటే వికారం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు ఎదురవ్వడం చాలా సాధారణం. అంతేకాకుండా గుడ్లలో ప్రోటీన్‌తో పాటు విటమిన్ డి, బి12, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. అయితే వ్యక్తి వయస్సు, బరువు, వాతావరణాన్ని బట్టి గుడ్ల సంఖ్యను నిర్ణయించుకోవాలి.గుడ్లు సహజంగా వేడిని కలిగిస్తాయి కాబట్టి వేసవిలో వీటి పరిమాణాన్ని పరిమితం చేయడం మంచిది. పూర్తి పోషకాలు అందాలంటే గుడ్లను ఎల్లప్పుడూ ఉడకబెట్టి లేదా వండి మాత్రమే తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు.

## కష్టాల్లోనూ కసిగా పోరాడారు..

ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన ఉత్కంఠభరిత పోరులో భారత్ అద్భుత విజయాన్ని అందుకుంది. టీ20 వరల్డ్ కప్ 2026 ఆరంభ మ్యాచ్‌లోనే అమెరికాను 29 పరుగుల తేడాతో ఓడించి టోర్నీలో ఘనంగా బోణీ కొట్టింది. టాప్ ఆర్డర్ తడబడినా, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వీరోచిత బ్యాటింగ్‌తో జట్టును గెలుపు తీరానికి చేర్చాడు. టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా శనివారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో భారత్ మొదట బ్యాటింగ్ చేస్తూ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 161 పరుగులు చేసింది. అమెరికా బౌలర్ షాడ్లీ వాన్ షాక్విక్ 4 వికెట్లతో భారత టాప్ ఆర్డర్‌ను వణికించాడు. పవర్‌ప్లేలోనే భారత్ 4 వికెట్లు కోల్పోయి 46 పరుగులకే పరిమితమైంది. అభిషేక్ శర్మ (0), ఇషాన్ కిషన్ (20), తిలక్ వర్మ (25), శివం దూబే (0) వెనువెంటనే అవుట్ కావడంతో భారత్ పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన అనుభవాన్నంతా ఉపయోగించి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 49 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్సర్లతో అజేయంగా 84 పరుగులు చేసి జట్టుకు భారీ స్కోరును అందించాడు.

162 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన అమెరికా జట్టు భారత బౌలర్ల ధాటికి తలవంచింది. మహమ్మద్ సిరాజ్ రెండో ఓవర్లోనే గౌస్‌ను అవుట్ చేసి అమెరికాకు షాక్ ఇచ్చాడు. ఆ తర్వాత అర్ష్‌దీప్ సింగ్ అమెరికా కెప్టెన్ మోనాంక్ పటేల్‌ను డకౌట్ చేయడంతో ఆ జట్టు కోలుకోలేకపోయింది. అమెరికా బ్యాటర్లలో మిలింద్ (34), సంజయ్ (37) కాసేపు పోరాడినా, భారత స్పిన్నర్లు అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి వికెట్లు పడగొట్టారు. చివరికి అమెరికా 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 132 పరుగులకే పరిమితమైంది. భారత్ తరపున సిరాజ్ 2, అర్ష్‌దీప్ 2, అక్షర్ పటేల్ 2 వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

వైరల్ ఫీవర్ కారణంగా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఈ మ్యాచ్‌కు దూరమవ్వడం భారత అభిమానులను ఆందోళనకు గురిచేసింది. అతని స్థానంలో వచ్చిన మహమ్మద్ సిరాజ్ అద్భుతంగా రాణించి రెండు వికెట్లు తీశాడు. ఇక అమెరికా జట్టులో అలీ ఖాన్, శుభమ్ రంజనే గాయపడటం ఆ జట్టుకు పెద్ద దెబ్బ తగిలింది. ఈ విజయంతో భారత్ గ్రూప్ టేబుల్‌లో టాప్ స్థానానికి చేరుకుని తన తదుపరి మ్యాచ్ కోసం సిద్ధమవుతోంది.





## ముంబైలో సూర్య ప్రతాపం..కష్టాల్లో ఉన్న భారత్‌ను ఆదుకున్న కెప్టెన్ ఇన్నింగ్స్.

ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్, అమెరికా మధ్య జరిగిన టీ20 వరల్డ్ కప్ 2026 ఉత్కంఠభరిత పోరులో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 161 పరుగులు చేసింది. ఒకానొక దశలో పవర్‌ప్లేలోనే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడ్డ భారత్‌ను కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన వీరోచిత ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడు. అమెరికా బౌలర్ల ధాటికి స్టార్ బ్యాటర్లు విఫలమైనా, సూర్య ఒంటరి పోరాటం చేసి జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించాడు.

టాస్ గెలిచిన అమెరికా ముందుగా ఫీల్డింగ్ ఎంచుకుని భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. ఊహించినట్టే అమెరికా బౌలర్లు భారత బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టారు. ఓపెనర్ అభిషేక్ శర్మ గోల్డెన్ డకౌట్ కాగా, ఇషాన్ కిషన్ (20), తిలక్ వర్మ (25) కాసేపు పోరాడారు. అయితే అమెరికా బౌలర్ షాడ్లీ వాన్ షాక్విక్ వేసిన ఆరో ఓవర్లో మ్యాచ్ మలుపు తిరిగింది. ఒకే ఓవర్లో ఇషాన్, తిలక్, శివం దూబేలను అవుట్ చేసి భారత్ నడ్డి విరిచాడు. పవర్‌ప్లే ముగిసేసరికి భారత్ 46 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్ కూడా విఫలమవడంతో భారత్ వంద పరుగులు దాటడం కష్టమే అనిపించింది.

క్లిష్ట సమయంలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన అనుభవాన్ని అంతా రంగరించాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా ఏమాత్రం తొందరపడకుండా ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. మొదట నెమ్మదిగా ఆడినా, క్రీజులో కుదురుకున్నాక అమెరికా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 36 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసిన సూర్య, చివరికి 49 బంతుల్లో 7 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 84 పరుగులు చేసి ఔటయ్యాడు. అక్షర్ పటేల్(14)తో కలిసి విలువైన భాగస్వామ్యం నెలకొల్పడంతో భారత్ 161 పరుగుల గౌరవప్రదమైన స్కోరును సాధించగలిగింది.

అమెరికా బౌలర్లు అద్భుతంగా రాణించినప్పటికీ, మ్యాచ్ చివరలో ఇద్దరు కీలక ఆటగాళ్లు గాయపడటం ఆ జట్టును ఆందోళనకు గురిచేస్తోంది. మెయిన్ బౌలర్ అలీ ఖాన్ 18వ ఓవర్ వేస్తూ మధ్యలోనే మైదానాన్ని వీడగా, అతని ఓవర్‌ను పూర్తి చేసిన శుభమ్ రంజనే కూడా మోకాలి నొప్పితో ఇబ్బంది పడ్డాడు. ఇక 162 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగనున్న అమెరికాను భారత బౌలర్లు ఎలా అడ్డుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. బుమ్రా లేని లోటును మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్ భర్తీ చేయాల్సి ఉంది. వాంఖడే పిచ్‌పై మంచు ప్రభావం ఉండే అవకాశం ఉండటంతో రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయడం భారత్‌కు సవాలుతో కూడుకున్న పని.




Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.